BHARATH SAMACHAR DIGITAL

11, నవంబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

ఏబీవీపీ టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా శ్రీరామ్ నియామకం



భారత్ సమాచార్.నెట్, నిర్మల్: బైంసాలోని వాసవి హైస్కూల్‌లో ఈనెల 8, 9 తేదీల్లో జరిగిన ఏబీవీపీ విభాగ్ నాలుగు జిల్లాల అభ్యాస వర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం, సంస్థ బలోపేతంపై చర్చించిన అనంతరం, ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్, బోధన్ ఏబీవీపీ మాజీ అధ్యక్షుడు అడ్లూరి శ్రీరామ్‌ను టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా నియమించారు.

ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల బాధ్యతలను విభాగ్ సంఘటన మంత్రి హర్షవర్ధన్ శ్రీరామ్‌కు అప్పగించారు. తన నియామకానికి సహకరించిన విభాగ్ ప్రముఖ్ నరేష్ కుమార్, జిల్లా ప్రముఖ్ తలండే ఈశ్వర్‌లకు శ్రీరామ్ ధన్యవాదాలు తెలిపారు.

© 2025 Bharath Samachar